| **Headline:** NSE, Andhra Pradesh govt sign MoU | |
|---|---|
| **Source:** Andhrabhoomi | **Date:** 28 June 2017 |

# ఎంఎస్‌ఎంఈల నిధుల సమీకరణకు తోడ్పాటు

## ★ ఎన్‌ఎస్‌ఈతోప్రభుత్వం ఒప్పందం

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, జూన్ 28: ఆంధ్రప్రదేశ్‌లోని సూక్ష్మ, చిన్న మధ్యతరహా సంస్థల (ఎంఎస్‌ఎంఈ)కు నిధుల సమీకరణ విషయంలో తోడ్పాటును అందించే నిమిత్తం నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ)తో ఎపి ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఎక్స్ఛేంజ్‌లోని ఎస్‌ఎంఈ ప్లాట్‌ఫాంపై నమోదయ్యేందుకు ఎంఎస్‌ఎంఈలకు ప్రభుత్వం చేయూతనివ్వనుంది. ఈ సంస్థలో పెట్టుబడులు పెట్టేందుకు మదుపర్లను ప్రోత్సహించడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓ నిధిని కూడా ఏర్పాటు చేస్తుందని ఎన్‌ఎస్‌ఈ ఒక ప్రకటనలో తెలిపింది. అంతర్జాతీయ ఎంఎస్‌ఎంఈ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్యం, ఎగుమతుల ప్రోత్సాహ కమిషనర్ సిద్ధార్థ జైన్, ఎన్‌ఎస్‌ఈ ముఖ్య వ్యాపార అభివృద్ధి అధికారి రవి వారణాసి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.